www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 12 | డిసెంబర్ | 2025 | పేజీలు: 08





# వదిలేది లేదు బట్టలిప్పి కొట్టిస్తాం

భయపడేది లేదు

ప్రతిఫలం తప్పదు

నందిగామ సిఐ ప్రసాద్‌ను బట్టలిప్పి కొట్టే రోజులొస్తాయి

రెచ్చిపోయిన పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

పెట్రేగుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, అతని కుమారులు రవి, మురళి అరాచకాలు

మితిమీరిన పోలీసుల దాడులు

నా అనుచరులు ఏం తప్పు చేశారు?

చిత్తుగా ఓడిపోయినా అంజయ్యకు బుద్ధి రాలే

7



# ఇంధన భద్రతకు సింగరేణి భరోసా

కోల్ బెల్ట్ వేలాది మందికి జీవనాధారం

బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర

సింగరేణికి ఊతమివ్వండి

ఎంపీ వద్దిరాజు



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** దేశానికి అవసరమైన బొగ్గు ఉత్పత్తిలో (ఏస్సీసీఏల్) ప్రధాన పాత్ర పోషిస్తున్న సింగరేణి సంస్థ (ఏస్సీసీఏల్) బలోపేతానికి సంపూర్ణ సహకారం అందించాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణి కోల్ బెల్ట్ వేలాది కుటుంబాలకు ముఖ్యమైన జీవనాధారమన్నారు.ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో గురువారం జీరో అవర్ లో సింగరేణి సంస్థకు సంబంధించిన అత్యవసరమైన అంశాలను ప్రస్తావించారు. బొగ్గు ఉత్పత్తి, అనుమతులు, విస్తరణ, ఆర్థిక సుస్థిరత గురించి ఎంపీ రవిచంద్ర సవివరంగా మాట్లాడారు. వానలు,వరదల కారణంగా బొగ్గు ఉత్పత్తి, తరలింపు మందగించడంతో థర్మల్ విద్యుత్ తయారీకి అంతరాయం తలెత్తిందని చెప్పారు. తద్వారా ఉత్పత్తి ప్రణాళికకు ఇబ్బంది ఏర్పడి 2025-26 ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసుకున్న ..మిగతా 2లో

## ప్రశాంతంగా తొలివిడత

# కంప్లీట్

జిల్లా ఎన్నికల అధారిటీ, కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ 5 మండలాల్లో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. గురువారం ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ తీరును కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ ..మిగతా 2లో

# తొలి విడత పోలింగ్ 83.04 శాతం

1,55,544 ఓట్లకు పోలైన ఓట్లు 129165

కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల పోలింగ్ 83.04 శాతం నమోదు అయింది. గండీడ్, నవాబ్ పేట, మహమ్మదాబాద్,రాజా పూర్, మహబూబ్ నగర్ మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు. ఐదు మండలాల్లో కలిపి మొత్తం 1,55,544 ఓట్లు ఉండగా 129165 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 83.04 శాతం పోలింగ్ నమోదు అయింది. మండలాల ..మిగతా 2లో



# అయ్యప్ప ఆలయ అభివృద్ధికి కృషి

రూ.12లక్షలతో సిసి రోడ్,

రూ.8లక్షలతో అన్నప్రసాద షెడ్

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, అక్షిత ప్రతినిధి :** భాదేపల్లి ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తన సొంత నిధులు రూ. 8 లక్షలతో ..మిగతా 2లో

అక్షిత People's voice AKSHITHA NATIONAL DAILY
శుక్రవారం |12| డిసెంబర్ | 2025

## ప్రశాంతంగా తొలివిడత కంప్లీట్

**మొదటి పేజీ తరువాయి...**

సురభి, ఎస్పీ డి సునీత, సాధారణ ఎన్నికల పరిశీలకులు మల్లయ్య భట్టు, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ తో కలిసి పర్యవేక్షించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సకాలంలో ఎన్నికలు పూర్తి కాగా ఘనపూర్ గ్రామ పంచాయతీలో మధ్యాహ్నం 1.00 గంట వరకు పోలింగ్ కేంద్రంలో ఉన్న ఓటర్లందరికీ ఓటింగ్ పూర్తి చేయించారు. మధ్యాహ్నం 1.00 గంట వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు పోలింగ్ కేంద్రాల గేట్లు మూసి క్యూ లైన్లలో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన శాంతిభద్రతలు అమలు చేసినట్టు తెలిపారు. తొలివిడతలో పోలింగ్ జరిగిన ఘనపూర్, పెద్దమందడి, గోపాల్పేట, రేవల్లి ఏదుల ఐదు మండలాల్లో మొత్తం కలిపి 1,03,225 ఓట్లు పోల్ కాగా, 84.9 వోటింగ్ పర్సంటేజీ నమోదయింది. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అయ్యప్ప ఆలయ అభివృద్ధికి కృషి



**మొదటి పేజీ తరువాయి...**

అన్న ప్రసాద షెడ్ నిర్మాణం చేసి ఈ రోజు ఘనంగా ప్రారంభించడం జరిగింది. జడ్చర్ల మున్సిపాలిటీ కల్వకుర్తి రోడ్ లో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో అడిగిన వెంటనే 12 లక్షలతో సి సి రోడ్ వేయించడం ఈ రోజు ప్రారంబించడం జరిగింది ఈ రోడ్డు మరియు షెడ్డును అయ్యప్ప స్వాములతో కలిసి ప్రారంభించడం జరిగింది. రానున్న రెండు నెలల్లో దాదాపు 40 లక్షల స్వంత నిధులతో దేవాలయం పక్కన డైనింగ్ సెక్షన్ పిల్లర్లు,స్లాబ్ వేసి నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇవ్వడంతో అయ్యప్ప స్వామి మాలధారులు ఒక్కసారిగా పులకించి పోయారు తదనంతరం స్వామిని దర్శించుకుని అయ్యప స్వాములకు అన్నదానం చేసి స్వాములతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో భాదేపల్లి అయ్యప్ప స్వామి దేవాలయం గౌరవ అధ్యక్షులు దాచేపల్లి చంద్రయ్య గురుస్వామి, జి.జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి , అధ్యక్షులు రంజిత్ బాబు, తుడి అనిల్ రెడ్డి, వంశీ చారి,రాపోతుల శ్రీనివాస్ గౌడ్, శబరిష సన్నిధానం సభ్యులు ,జడ్చర్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తొలి విడత పోలింగ్ 83.04 శాతం




**మొదటి పేజీ తరువాయి...**

వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం ఇలా ఉంది. మహబూబ్ నగర్ రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 33918 మంది ఉండగా 29407 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. 86.70 శాతం నమోదు అయింది.

గండీడ్ మండలంలో మొత్తం ఓటర్లు 31295 మంది ఉండగా, 24217 మంది ఓటు హక్కువినియోగించుకున్నారు. 77.38 శాతం నమోదు అయింది. నవాబ్ పేట మండలంలో మొత్తం ఓటర్లు 38535 మంది ఉండగా 33,544 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.05. శాతం నమోదు అయింది. రాజా పూర్ మండలంలో మొత్తం ఓటర్లు 20925 మంది ఉండగా 18,824 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 89.96 శాతం నమోదు అయింది. ముహమ్మదాబాద్ మండలంలో మొత్తం ఓటర్లు 30871 మంది ఉండగా, 23173 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 75.06 శాతం నమోదు అయింది.

# ఇంధన భద్రతకు సింగరేణి భరోసా

**మొదటి పేజీ తరువాయి...**



72 మిలియన్ మెట్రిక్ టన్నులను చేరుకునే పరిస్థితి లేదని ఎంపీ రవిచంద్ర తెలిపారు. కొత్తగూడెం వీకేసీ, జవహర్ ఖని (జేకేఓసీపీ) ఓపెన్ కాస్ట్, గుండాల-ఇల్లందు ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఏస్సీసీఎల్ ఎదుర్కొంటున్న ఇబ్బందుల నుంచి బయటపడడానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా, అవసరమైన సహకారం అందించాలని ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పలు రాష్ట్రాలు బకాయి పడిన మొత్తం విడుదలవుతే సింగరేణి ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వానికి ఉన్న 49 శాతం వాటాను ఉపసంహరించుకుంటుందన్న అభిప్రాయం కార్మికులలో నెలకొందని, కోల్ ఇండియా వారితో సమానమైన ప్రోత్సాహాలు తమకు కూడా అందాలని సింగరేణి అధికారులు కోరుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. సింగరేణి కంపెనీ భద్రత, సమర్థత, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడానికి ప్రాధాన్యత ఇస్తున్నదని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన వివిధ శాఖల నుంచి రావలసిన అనుమతులు సత్వరమే అందాలని, అధునాతన యాంత్రీకరణ జరగాలని, భద్రత, సుస్థిరత, అత్యుత్తమ పర్యవేక్షణ ఉండాలని కార్మికులు కోరుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. అరుదైన, కఠినమైన ఖనిజాలు, బ్యాటరీ స్టోరేజ్, పెంప్డ్ హైడ్రో,విండ్ ఎనర్జీ, జియో థర్మల్ ఎనర్జీ వంటి వైవిధ్యమైన వాటిపై కేంద్ర ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని, పరిశోధనలు జరగాల్సి ఉందని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏస్సీసీఎల్ విదేశ్ ప్రణాళికపై ప్రత్యేక దృష్టి అవసరమని ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు.సింగరేణిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, ఉత్పత్తి పెంపుదలకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపడితే, సంపూర్ణ సహకారం అందిస్తే సంస్థ ఆర్థికంగా పురోగమించడంతో పాటుగా దేశ ఇంధన భద్రతకు దోహదపడుతుందని ఎంపీ వద్దిరాజు వివరించారు.

# పారదర్శకంగా కౌంటింగ్

### తప్పులు దొర్లకుండా చర్యలు


### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె కనగల్ మండలం జి. ఎడవెల్లి, ఇస్లాం నగర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటింగ్ జరిగిన విధానం తెలుసుకొని కౌంటింగ్ ప్రక్రియ కూడా పూర్తిగా ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని అధికారులకు సూచించారు.

పోలింగ్ అనంతరం కౌంటింగ్ ప్రక్రియలో పాటించవలసిన నిబంధనలు, జాగ్రత్తలు, భద్రతా చర్యలపై అక్కడే విధుల్లో ఉన్న ఎన్నికల సిబ్బంది, పోలీసు అధికారులు, రిటర్నింగ్ ఆఫీసర్లతో మాట్లాడుతూ ఒక అభ్యర్థికి ఒక ఏజెంట్ మాత్రమే లోపలికి అనుమతించాలన్నారు.

పోలింగ్ ప్రక్రియ విజయవంతంగా ముగిసిన తర్వాత అసలైన బాధ్యత కౌంటింగ్ దశలో ప్రారంభమవుతుందని, కౌంటింగ్ ప్రక్రియలో జరిగే ప్రతి చర్య ఎన్నికల పారదర్శకతను ప్రతిబింబిస్తుందన్నారు. అందువల్ల ఓట్ల లెక్కింపు




లో ఏ చిన్న నిర్లక్ష్యం జరగకుండా చూసుకోవాలని బ్యాలెట్ బాక్సులు, కవర్లు, ఫారమ్లు, స్టేట్మెంట్లు అన్నింటిలో జాగ్రత్తగా వ్యవహరించాలని, బ్యాలెట్ల పరిశీలనలో పారదర్శకత అత్యంత ముఖ్యమని బ్యాలెట్ పేపర్ను చెల్లిన ఓటు, చెల్లని ఓటు అని నిర్ణయించే సమయంలో ప్రతీ టేబుల్ వద్ద రిటర్నింగ్ అధికారి మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మార్గదర్శకాలను కచ్చితంగా అనుసరించాలన్నారు.

ఏవైనా అభ్యంతరాలు వచ్చినప్పుడు టేబుల్ సూపర్వైజర్ తక్షణమే %=ా%ను సంప్రదించి స్పష్టత తీసుకోవాలని చెప్పారు. అభ్యంతరం వచ్చిన ఓటును ప్రత్యేక కవర్లో ఉంచి నోటింగ్లు పూర్తి చేయాలన్నారు.

ఒక్క చిన్న పొరపాటు తుది ఫలితంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున అత్యంత జాగ్రత్త అవసరమన్నారు. ప్రతి ఓటు ప్రజల నమ్మకానికి ప్రతీక అని,ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కౌంటింగ్ ప్రక్రియను అత్యంత నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం అందరి బాధ్యత అని, ఎవరూ ఒత్తిళ్లకు, ప్రభావాలకు లోనుకావద్దన్నారు.

కౌంటింగ్ వేగంగా జరగడం కంటే ఖచ్చితమైన ఫలితాలు రావడం ప్రధాన లక్ష్యమన్నారు. అందువల్ల ప్రతి టేబుల్ వద్ద సిబ్బంది శ్రద్ధగా ఆతురత లేకుండా పని చేయాలన్నారు. అన్ని ఫారమ్లు, నమోదు పత్రాలు పూర్తిగా తనిఖీ చేసిన తరువాతే రౌండ్ ఫలితాలను ప్రకటించాలని చెప్పారు. ఫలితాలు పూర్తయిన తర్వాతే ఫామ్- 29 ను గెలిచిన అభ్యర్థికి సర్పంచ్ గా ఇవ్వాలని తెలిపారు.

జడ్పీ సీఈవో శ్రీనివాస రావు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, కనగల్ తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, ఎంపీఓ సతీష్ కుమార్, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సాధారణ ఎన్నికల

# అబ్జర్వర్ బాల మాయాదేవి



**వరంగల్, అక్షిత బ్యూరో:** రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ నిర్వహణలో భాగంగా, గురువారం సాధారణ ఎన్నికల అబ్జర్వర్ శ్రీమతి బాల మాయాదేవి వర్ధన్నపేట మండలం లో కట్రియాల, ఉప్పరపల్లి, నల్లబెల్లి గ్రామాలు, పర్వతగిరి మండలం లోని వడ్లకొండ, పర్వతగిరి కళ్ళెడం, అన్నారం షరీఫ్, గ్రామాలు, రాయపర్తి మండలంలోని రామన్నగూడెం, మైలారం, కొండూర్, తిరుమలయపల్లి, రాయపర్తి లలో చేసిన పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ సరళిని పరిశీలించారు.

ఆయా కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన హరిత పోలింగ్ బూతులను సందర్శించి పర్యావరణాన్ని పరిరక్షించుటలో భాగంగా హరిత పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడంపట్ల అబ్జర్వర్ అభినందించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, పర్యావరణ హిత చర్యలు, ఓటర్లకు అందుబాటులో ఉంచిన సౌకర్యాలు వంటి అంశాలను సమీక్షించి, పోలింగ్ శాంతియుతంగా మరియు సజావుగా సాగేందుకు అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు అందజేశారు. అబ్జర్వర్ వెంట ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జీఎం ఇండస్ట్రియల్ నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి చేసేవారిని ఆదరించండి,

# కాకర్ల రేవతిని గెలిపించండి:మధుబాబు

### గంగారం మేనిఫెస్టో విడుదల చేసిన మధుబాబు...

### గెలిచిన రోజే ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కి శ్రీకారం





**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గంగారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి కాకర్ల రేవతి గెలుపు గ్రామ అభివృద్ధికి మలుపుగామారుతుంది అనటానికి నిదర్శనంగా ఆ గ్రామ అభివృద్ధిప్రదాత,శ్రీమంతుడు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ వైస్ ఎంపీపీ,దాసరివెంకటరామిరెడ్డి (చిట్టినాయన)తనయుడుమధుమోహన్ రెడ్డి(మధుబాబు)గంగారం గ్రామాన్నిఒకమోడరన్ న్ పంచాయతీగా తీర్చిదిద్దటానికి గురువారం మేనిఫెస్టో విడుదల చేశారు. ముందుగా సర్పంచ్అభ్యర్థి తో రింగ్ సెంటర్లో గల ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించినఅభ్యర్థినిగెలిపించినట్లైతే గంగారం గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని మేనిఫెస్టో రిలీజ్ చేశారు. ఎలక్షన్ జరిగి గెలుపొంది, ప్రమాణస్వీకారం చేసిన రోజే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం శంకుస్థాపన చేస్తానని, గెలిచిన వారం రోజుల్లోనే గ్రామం మొత్తం డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని, గ్రామ వ్యాప్తంగా ఉన్న మంచినీటి సమస్యను 30 రోజుల్లోపూర్తిపరిష్కారం చూపుతానని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపిస్తానని, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు స్థలాలు ఏర్పాటు చేసి,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని, 90 రోజుల్లో గ్రామంలో అన్ని వీధులలో సిసి రోడ్ల నిర్మాణ ప్రక్రియను పూర్తి చేస్తానని, గ్రామాన్ని శు భ్రపరచటానికి ఎలక్ట్రికల్ మిషనరీ ఏర్పాటు చేపిస్తానని, గ్రామంలో అవసరమైన చోట్ల దేవాలయాలు,చర్చిలు, మసీదులు,నిర్మాణం చేస్తానని, ప్రజల అవసరాల మేరకు 600 మంది కూర్చునే విధంగా కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేపిస్తానని, గంగారం బంగ్లా ఆవరణలో పార్కు ఆధునీకరణ,బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకునిరుద్యోగులకు లైబ్రరీ ఏర్పాటు, ప్రజలకు ఉపయోగపడే విధంగా గంగారం ఉన్నత పాఠశాలలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణము, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు,పెన్షన్లు,గ్రామంలో ప్రతి కూడలిలో సెంట్రల్ లైటింగ్, గంగారం చెరువు ఆధునీకరణ పనులు, స్నానాల ఘాట్, ఉన్నత పాఠశాలలో వాకింగ్ ట్రాక్, ప్రతి కాలనీలో ప్రజలకు ఉపయోగమైన ఓపెన్ జిమ్, ప్రతిరోజు మీ ఇంటికి వచ్చి చెత్త తీసుకెళ్లడానికి 2 ట్రాక్టర్లు ఏర్పాటు చేపిస్తామని, గంగారం గ్రామం గ్రామపంచాయతీ ఉత్తమంగా తీర్చిదిద్ది, అభివృద్ధి బాటలో నెంబర్ వన్ స్థాయిలో నిలబెడతానని మేనిఫెస్టో రిలీజ్ చేశారు. అభివృద్ధి అనేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, అధిష్టానం గ్రామ పెద్దలు నిలబెట్టిన కాకర్ల రేవతిని అత్యధిక మెజారిటీతో కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆమెను గెలిపిస్తే గంగారం అభివృద్ధికి ఇబ్బంది ఉండదని తెలియజేశారు. ఇప్పటికే గ్రామంలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ ఏ ఇబ్బంది వచ్చినా మధు బాబు ఉన్నాడనే స్ఫూర్తిని ప్రజలలో నింపుతున్నానని, ప్రజలు అవసరాలకు ప్రజలు మంచికి ఏమి చేయటానికైనా వెనకంజ వేయనని, ప్రజల కోసం మా తరాల నుండి సేవలు చేస్తున్నామని మన గంగారం గ్రామం కోసం కాకర్ల రేవతి గెలిపించాలని ఆయన ప్రజలకు విన్నవించారు. ఇలాంటి మ్యానిఫెస్టో రిలీజ్ చూసిన గ్రామంలో ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి గురవుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధికి ఇంతగా ముందుకు వస్తుంటే ఎవరు మాత్రం ఓటు వేయకుండా ఉంటారు అనేది పలువురు చర్చించుకుంటున్నారు. ఎవరి కోరుకున్న గ్రామాభివృద్ధి నిరుపేదల కోసం కోరుకుంటారు అనే ధోరణిలో గంగారం గ్రామపంచాయతీ అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవబోతోంది అనటానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఈ కార్యక్రమంలో కోలగట్ల చెన్నకేశవరావు,యామాల ముత్యాలరావు,కావేటి అప్పారావు,బండారు మారే శ్వరరావు, బత్తుల నారాయణ,చెమట వెంకటేశ్వరరావు,ఎస్ కే సుభాని,కోటమర్తి జవహర్లాల్,కోటమర్తి రమేష్, జల్లిపల్లి వాసుదేవరావు, కాలసాని, బెజవాడ మనోజ్, నాగేశ్వరరావు,చిన్ని, వెంకటేశ్వరరావు,ఊకే చలమారావు,కోటా శీను, భారీ ఎత్తున గ్రామస్తులు, మహిళలు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలే నా ప్రాధాన్యం , ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటాను

### ఎమ్మెల్యే వివేకానంద



**అక్షిత న్యూస్ / గాజులరామరం:** ప్రజల కోసం తన ఇంటి ద్వారాలు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయాని ఎమ్మెల్యే కె. పి. వివేకానంద అన్నారు . గురువారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పింఛన్లు, ఇళ్ల పట్టాలు, ఆరోగ్యం, పారిశు ద్ధ్యం తదితర సమస్యలను వినతుల రూపంలో ఆయనకు అందజేశారు. ప్రతీ వినతిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులతో వెంటనే మాట్లాడి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని తక్షణ పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రోజూ ప్రజలతో సమావేశమవుతున్నానని వివేకానంద పేర్కొన్నారు. "ప్రజల సమస్యలే నా ప్రాధాన్యం. ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కారం చూపడం నా బాధ్యత , ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటాను" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంక్షేమ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పోలింగ్

### 7 మండలాల్లో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు

### ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ హైమావతి



**దుబ్బాక,అక్షిత ప్రతినిధి :** రాయపోల్ మండలంలోని మంతూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అనాజిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఓటింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోనీ 7 మండలాల్లో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఓటింగ్ సరళి ప్రశాంత వాతావరణంలో కోనసాగుతుంది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓటర్లు క్యూ లైన్ లలో ఉంటే వారికి మాత్రమే అనుమతించాలని కొత్త వారిని అనుమతి నిరాకరించాలని అధికారులకు తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ ముగిసిన తరవాత బ్యాలెట్ బాక్స్ కి లాక్ వేసి సీల్ వెయ్యాలని, లంచ్ చేసాక 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని కౌంటింగ్ సెంటర్ లో ఏజెంట్లు, పోలింగ్ సిబ్బంది ఎవ్వరు కూడా ఫోన్ అనుమతి లేదని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియలో పై అధికారుల అనుమతి తర్వాతనే పలితాలు విడుదల చెయ్యాలని సిబ్బందికి తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న రమేష్ ప్రియదర్శిని మేడి



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, రిషారియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు రమేష్ మేడి, మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి లు కుటుంబ సభ్యులు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ మేడి, శృతి మేడి, విజయలక్ష్మి మేడి లతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం తన స్వగ్రామం వట్టిమర్తి గ్రామంలో గురువారం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## ఓటు వజ్రయుధం

**ఇప్పల రాజేందర్....**



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:** ఆధునిక భారత దేశంలో రాజ్యాంగ ప్రకారం పరిపాలన నడుస్తున ఈ దేశంలో ఓటుకు ఎంతో విలువా ఉంది ధనిక పేద తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ ఒక్కటే ఓటు కల్పించారు. ప్రజలకు విన్నపం ప్రతి ఒక్కరు కూడా ఓటు ఎంతో విలువైనది ఓటు ని నిర్లక్ష్యం చెయ్యకండి ఆ ఒక్క ఓటు కోసం ఎందరో మహానుభావులు ప్రాణాలు వదిలారు ఓటు ఒక్క ఆయుధం ఆ అయుధాన్ని మనం మద్యానికో లేక డబ్బుకోసం ఓటు వేసి తర్వాత 5సంవత్సరాలు భాధపదొద్దు ప్రతి ఒక్కరూ ఆలోచించి తప్పకుండ ఓటుని వినియోగించుకుందాం అనిఇప్పల రాజేందర్ బి ఆర్ ఎస్ జనరల్ సెక్రటరీ పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వరంగల్ సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గురువారం జరుగుతున్న గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలకు సంబంధించి పలు గ్రామపంచాయతీలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ నమలికొండ, జఫర్ ఘడ్, ఇల్లందు, పర్వతగిరి, కల్లెడ, వడ్లకొండ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరుతెన్నుల లపై పోలీసు కమిషనర్ అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కమిషనర్ అధికారులకు పలు సూచన సలహాలు అందజేశారు. సీపీ వెంట డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, ఏసీపీ వెంకటేష్, నర్సయ్య, నాగయ్య తో పాటు స్థానిక ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐలు పాల్గొన్నారు.

## చందానగర్‌లో ఘనంగా దివ్యాంగులదినోత్సవం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** జి హెచ్ ఎం సి చందానగర్ సర్కిల్ 21 అధికారులు అంబేద్కర్ మున్సిపల్ కళ్యాణ మండపంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ కమిషనర్ శశిరేఖ హాజరై ఆమె మాట్లాడుతూ. అంగవైకల్యం అనేది శరీరానికి మాత్రమే నని అది మనసుకు కాదని అంగవైకల్యంతో బాధపడకుండా ఆత్మవిశ్వాసంతో బ్రతకాలని సూచించారు. దివ్యాంగులకు ఎల్లవేళలా తమ సహకారం ఉంటుందన్నారు. అనంతరం దుప్పట్లు, చంక కర్రలు, వీల్ చైర్స్, చేతి కర్రలు, హెరింగ్ మిషన్స్ తదితర పరికరాలు అందించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారిని విజయలక్ష్మి సి ఓ లు లక్ష్మి లక్ష్మీ గౌడ్ రుక్మిణి దివ్యాంగుల నాయకులు అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్. ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ జనరల్ సెక్రెటరీ ఫకీర్ సాబ్ సలహాదారులు వైవి రమణ, నాగులు, అంజలి దివ్య తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చలే ఓటుతో బుద్ధి చెప్పాలి

**మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో అడవిదేవులపల్లి మండలంలో ఉల్సాయిపాలెం, బాల్నేపల్లి, మొల్కచర్ల, బంగారికుంటతండా గ్రామాలలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించి, స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో ప్రజాసంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ కు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గురువారం ఉల్సాయిపాలెం బిఆర్ఎస్ అభ్యర్థి ధనావత్ బాలాజీనాయక్, బాల్నేపల్లి అభ్యర్థి ముత్యాలి బాలాజీనాయక్, మొల్కచర్ల బిఆర్ఎస్ అభ్యర్థి మునినాయక్,



బంగారికుంటతండా బిఆర్ఎస్ అభ్యర్థి కుర్ర శ్రీనునాయక్ సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్ల అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరాలు పూర్తి అయిన అమలు కానీ హామీలు ఇచ్చి ఏ ఒక్కటి సక్రమంగా నెరవేర్చలేదన్నారు.. ప్రజా సంక్షేమం పట్టని కాంగ్రెస్ వారికి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ధనావత్ బాలాజీ నాయక్, కుర్ర సేవియా నాయక్, కొత్త మర్రెడ్డి, కుర్ర శ్రీను నాయక్, పెరుమాళ్ళ శ్రీనివాస్, కనిగిరి శ్రీను, స్వామి నాయక్, వర్త్య శివనాయక్, అంచ సాంబశివరావు, లచ్చు నాయక్, భిక్షానాయక్, రామకోటి నాయక్, మేష్య నాయక్, చిన్న నాయక్, వార్డు మెంబర్లు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు ఉన్నారు

## యువతకు ఉపాధి కల్పిస్తాం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**“యువత కోసం అధునాతన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్”**

**50 లక్షల రూపాయల మైనారిటీ ఫండ్‌తో నిర్మాణం**





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** మహబూబ్ నగర్ నగరంలోని బోయపల్లి గేట్, మోతి మసీదు సమీపంలో అధునాతన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయించి, యువతకు నైపుణ్య శిక్షణ అందించి, వారికి ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మోతి మజీద్ దగ్గర ఎమ్మెల్యే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణానికి మైనారిటీ ఫండ్ 50 లక్షల రూపాయలను మంజూరు చేయించుకున్నామని ఆయన వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా నైపుణ్య ఉన్న సిబ్బంది కొరత ఉన్న నేపథ్యంలో, మహబూబ్ నగర్ యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వృత్తి నైపుణ్యాలను అందించే దిశగా మరిన్ని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబోయే 10 సంవత్సరాల్లో కనీసం 20 వేల మందికి నైపుణ్య శిక్షణ అందించడం తమ లక్ష్యమని ఆయన తెలిపారు. బోయపల్లి గేట్, పరిసర ప్రాంతాల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా ఈ సెంటర్ రూపొందించనున్నామని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణాన్ని అత్యంత వేగంగా పూర్తి చేసి, త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, రాషెద్ ఖాన్, నాయకులు అజ్మత్ అలి, ఎండి ఇబ్రహీం, అతీఖ్ అహ్మద్, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరిని సస్పెండ్ చేసిన మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి




**వలిగొండ/అక్షిత న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన గుర్రం లక్ష్మారెడ్డి నోముల మల్లేష్ యాదవ్ లను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బలపరిచిన దేశపోయిన బాలస్వామిని సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటిస్తూ నామినేషన్ దాఖలు చేశారు. కానీ వారికి వ్యతిరేకంగా గుర్రం లక్ష్మారెడ్డి నోముల మల్లేష్ యాదవ్ ని సర్పంచ్ అభ్యర్థిగా నిలబెడుతూ బాలస్వామి కి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించినందున కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు పేర్కొంటూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ నిలబెట్టిన దేశపోయిన బాలస్వామి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఈరోజు నుండి గుర్రం లక్ష్మారెడ్డికి నోముల మల్లేష్ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని ఆయన పేర్కొన్నారు. అలాగే మండల పరిధిలో పార్టీ ఆదేశానుసారం నిలబెట్టిన అభ్యర్థులకు మాత్రమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల వలే పని చేయాలని పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడిన ఏ ఒక్కరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మొహమ్మద్ సిరాజ్‌తో హైదరాబాద్‌లో ఫ్యాన్ మీట్, గ్రీట్‌ను నిర్వహించిన స్కెచర్స్..

## తొలిసారి తమ బ్రాండ్ అంబాసిడర్ మొహమ్మద్ సిరాజ్ తో గ్రాండ్‌గా నిర్వహించిన స్కెచర్స్ ..





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** ది కంఫర్ట్ టెక్నాలజీ కంపెనీ, స్కెచర్స్, హైదరాబాద్ లో ని శరత్ సిటీ క్యాపిటల్ మాల్లో భారతదేశపు ఫాస్ట్ బౌలింగ్ సంచలనం మొహమ్మద్ సిరాజ్ తో ప్రత్యేకమైన, అత్యంత ఉత్సాహపూరితమైన ఫ్యాన్ ఈవెంట్ ను నిర్వహించింది. ఈ బ్రాండ్ మొట్టమొదటి సారిగా తమ బ్రాండ్ ప్రచార కర్త మొహమ్మద్ సిరాజ్ స్వస్థలంలో ఫ్యాన్ మీట్ , గ్రీట్ ను నిర్వహిస్తున్న సందర్భంగా, ఈ కార్యక్రమం అభిమానులకు తమ స్థానిక హీరోతో కనెక్ట్ అవ్వడానికి, అతనితో సంభాషించటానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందించింది. భారతదేశపు అత్యంత భయంకరమైన పేసర్లలో ఒకరిగా, క్రికెట్ ఐకాన్ గా మారడానికి అతని ప్రయాణాన్ని వేడుక జరుపుకుంది.భారతదేశంలో ఎక్కువగా ఆరాధించబడుతున్న క్రికెట్ ఐకాన్లలో ఒకరిగా మారిన ఏస్ పేసర్ తో ముచ్చటించటానికి అభిమానులు భారీ సంఖ్యలో వచ్చారు. ఈ కార్యక్రమంలో హాజరైన వారు సిరాజ్ తో కనెక్ట్ అవ్వడానికి, సరదా సవాళ్లలో పాల్గొనడానికి ఈ సందర్భం కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన శక్తివంతమైన, చిరస్మరణీయ అనుభవంలో భాగం కావడానికి అవకాశం కల్పించింది. ఈ వాతావరణం అత్యంత ఉత్సాహపూరితంగా మారింది, అభిమానుల పట్ల సిరాజ్ చూపే గౌరవం, ఉత్సాహాన్ని ప్రతిబింబించింది.

ఈ కార్యక్రమం గురించి స్కెచర్స్ సౌత్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ సిఇఒ రాహుల్ విరా మాట్లాడుతూ, "హైదరాబాద్ కు మొహమ్మద్ సిరాజ్ తో ప్రత్యేక అనుబంధం ఉంది, నేటి కార్యక్రమం ఆ బంధాన్ని వేడుక జరుపుకుంది. స్కెచర్స్ కుటుంబంలో భాగంగా, మా బ్రాండ్ అంబాసిడర్ గా హైదరాబాద్ కు చెందిన స్పీడ్‌స్టర్ మొహమ్మద్ సిరాజ్ ఉండటం మాకు చాలా ఆనందంగా ఉంది. అతని శక్తి, నిబద్ధత మరియు స్ఫూర్తిదాయకమైన ప్రయాణం స్కెచర్స్ దేనిని సూచిస్తుందో దానికి సరిగ్గా సరిపోతుంది. ఈ మీట్, గ్రీట్ అభిమానులు అతనిని కలుసుకోవటానికి, ఆవిష్కరణలను సాటిలేని సౌకర్యంతో స్కెచర్స్ కలిపే మా తాజా ప్రదర్శన ఆధారిత కలెక్షన్ లను అన్వేషించడానికి ఒక గొప్ప అవకాశం" అని అన్నారు.స్కెచర్స్ కుటుంబంలో చేరడం తన సంతోషాన్ని మొహమ్మద్ పట్ల సిరాజ్ పంచుకుంటూ .. హైదరాబాద్ నా ఇల్లు ఇక్కడ అభిమానులను కలవడం ఎల్లప్పుడూ చాలా ప్రత్యేకమైనది. స్కెచర్స్ తో భాగస్వామ్యం చేసుకోవటం నాకు చాలా సంతోషంగా ఉంది. ఇది సౌకర్యం, పనితీరు, ప్రామాణికతను ప్రతిబింబించే బ్రాండ్. ఈ కార్యక్రమం ఆత్మీయత ,ఉత్సాహంతో నిండి ఉంది. ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరు చూపుతున్న ప్రేమ. అందిస్తోన్న మద్దతుకు నేను కృతజ్ఞుడను. స్కెచర్స్ కుటుంబం, నా అభిమానులతో మరిన్ని చిరస్మరణీయ క్షణాలను పొందాలని నేను ఎదురు చూస్తున్నాను" అని అన్నారు.శరత్ సిటీ క్యాపిటల్ మాల్లో లోయర్ గ్రౌండ్ ఫ్లోర్లోని స్కెచర్స్ స్టోర్, ఇప్పుడు 5500 చదరపు అడుగుల ఏ ౦ గ్రేడ్ స్థలంలో ఉంది. గత సంవత్సరం పునరుద్ధరించబడి, తిరిగి ప్రారంభించబడింది. నిరంతరం పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్ తర్వాత ఈ అప్గ్రేడ్ వచ్చింది. విస్తృతమైన, మరింత లీనమయ్యే రిటైల్ అనుభవాన్ని అందించడానికి బ్రాండ్ దాని మునుపటి 1800 చదరపు అడుగుల ఫార్మాట్ నుండి విస్తరించడానికి ప్రేరేపించబడింది. నేడు, ఈ స్టోర్ స్కెచర్స్ సిగ్నేచర్ కంఫర్ట్ టెక్నాలజీతో కూడిన బ్రాండ్ యొక్క విస్తృతశ్రేణి జీవనశైలి, పనితీరు కలెక్షన్ లను ప్రదర్శిస్తుంది.హాజరైనవారు పరుగు, నడక, శిక్షణ, స్పోర్ట్స్ స్పెషాలిటీ, జీవనశైలి విభాగాలలో స్కెచర్స్ యొక్క తాజా కలెక్షన్ లను ప్రత్యేకంగా వీక్షించే అవకాశం కూడా పొందారు. ఇందులో రోజువారీ పనితీరు కోసం రూపొందించబడిన అధునాతన కంఫర్ట్ టెక్నాలజీ సైతం వుంది. ఈ స్టోర్ పురుషులు, మహిళలు, పిల్లల కోసం విస్తృతమైన కలెక్షన్ అందిస్తుంది. ఇది పాదరక్షలు, దుస్తులు, ఉపకరణాలలో సరికొత్త ఆవిష్కరణలు, డిజైన్లను ఒకచోట చేర్చుతుంది అని ఈ సందర్భంగా తెలిపారు.

# రెండవ విడత పంచాయతీకి సన్నద్ధం

## కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు గురువారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శిక్షణలో పాల్గొన్న ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆమె పి.ఓ.లకు దిశా నిర్దేశం చేశారు. రెండవ విడతలో హన్వాడ, దేవరకద్ర, కోయిలకొండ, సిసి కుంట, కౌకుంట్ల, మిడ్జిల్, మండలాల్లోని గ్రామ పంచాయతీలకు, వార్డ్ సభ్యులకు ఈ నెల 14 న ఉదయం నుండి 1 వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు.

పి.ఓ.లు పోలింగ్ ముందు రోజు సమయానికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను చేరుకొని ఎన్నికల సామాగ్రినీ స్వీకరించాలన్నారు ఎన్నికల సామాగ్రిని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని అన్నారు. బ్యాలెట్ బాక్సులు సరిగ్గా పని చేస్తున్నాయా చూసుకోవాలన్నారు. బ్యాలెట్ పేపర్లు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రానివేనా, అవి సరిగ్గా ఉన్నాయా, సరిచూసుకోవాలన్నారు. పి. ఓ లు ఎన్నికల ముందు రోజే వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను చేరుకొని ఎన్నికల నియమావళికి అనుగుణంగా పోలింగ్ బూత్ ఏర్పాట్లను చూసుకోవాలన్నారు.

పి.ఓ లు ఎన్నికలను, ప్రశాంతంగా, పారదర్శకంగా, బాధ్యతగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సమయంలో వారికి ఏమైనా అనుమానాలు, సమస్యలు వస్తే, పీ .ఓ.రూల్ బుక్ ని అనుసరించాలని, లేదా వెంటనే వారి పై అధికారులను, సంప్రదించాలని, సూచించారు.

ఎన్నికలు పూర్తయిన వెంటనే బ్యాలెట్ బాక్స్ సీలింగ్, పి.ఓ. డైరీ, బ్యాలెట్ పేపర్ అకౌంట్, అటువంటి తప్పుల్లేకుండా నిర్వహించాలని సూచించారు. మధ్యానం 2.00 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించాలని, సాయంత్రం లోపు, ఎన్నికల ఫలితాలను ప్రకటించి, అదేరోజు ఉపసర్పంచుల ఎన్నిక కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి,శిక్షణ నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి రామ్మోహన్, మాస్టర్ ట్రైనర్లు శ్రీకాంత్, నాగరాజు, దుంకుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు తీర్పుకు వేళాయే



**కొడిమ్యాల, అక్షిత న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత ప్రచారం ముమ్మరంగా కొనసాగుతుంది. పోటీ చేసే అభ్యర్థులు ఓటర్ల ఇంటింటికి తిరుగుతూ మీ ఓటును నా గుర్తుకే వేయాలని ఓటర్లను వేడుకుంటున్నారు. మరి కొందరు అభ్యర్థులు వారి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులచే ప్రచార పర్వాన్ని ఉధృతం చేసుకుంటున్నారు. ప్రచారం ముగింపు దశకు చేరుకోవడంతో అభ్యర్థులు ఓటర్ల తీర్పు కోసం వేయి కళ్ళతో వేచి చూస్తున్నారు.

## మియాపూర్ లో బాధిత కుటుంబాలని పరామర్శించిన యలమంచి ఉదయ్ కిరణ్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** మియాపూర్ పరిధిలో జరిగిన రెండు వేరువేరు ఘటనల్లో బాధిత కుటుంబాలను యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఛైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ పరామర్శించారు. మియాపూర్ ఎఫ్.సి.ఐ కాలనీకి చెందిన రాజేష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న వెంటనే, ఉదయ్ కిరణ్ ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రాజేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి, అవసరమైన సాయం అందిస్తామని కుటుంబానికి భరోసా ఇచ్చారు.అదే విధంగా మియాపూర్ కృష్ణ సాయి అపార్ట్‌మెంట్‌కి చెందిన పెనుగొండ నవీన్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నేపథ్యంలో, ఉదయ్ కిరణ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భన లో శరత్, కృష్ణ, వంశీ, రత్నాచారి, ప్రవీణ్, వినోద్, వాసు, సతీష్, వినయ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ రైతు డాక్టర్‌ని సన్మానించిన సితార



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలో రాఘవేంద్ర హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ రాఘవేంద్ర రెడ్డికి హైదరాబాదులో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ఆర్గానిక్ పంటలు పండించినందుకు ఉత్తమ రైతు అవార్డు అందుకున్నందుకు పెబ్బేరు పట్టణానికి చెందిన సితార టైలర్ యజమాని,శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు గురువారం శాలువా కప్పి తిరుమల దేవస్థానానికి చెందిన , నూతన సంవత్సర 2026 డైరిని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అభివృద్ధి 2 ఏళ్లది కాదు.. 12 ఏళ్ల ప్రస్థానం

**ఎండీ ఈసా**



**సుల్తాన్ బజార్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జరుపుకుంటున్న రెండేళ్ల వేడుకలపై బీఆర్ఎస్ మైనారిటీ నేత ఎండీ ఈసా, ఘాటుగా స్పందించారు. ప్రభుత్వం చెబుతున్న "తెలంగాణ రైజింగ్" అనేది కేవలం ఈ రెండేళ్లలో జరిగింది కాదని, అది 12 ఏళ్ల ప్రయాణమని, అందులో 10 ఏళ్లు కేసీఆర్ పాలనదే కీలక పాత్ర అని ఆయన స్పష్టం చేశారు.

**10 ఏళ్ల శ్రమను మీ ఖాతాలో వేసుకుంటారా?**

"తెలంగాణ ఈ స్థాయికి చేరడం వెనుక కేసీఆర్ గారి పదేళ్ల కృషి ఉంది. ఆ పదేళ్ల అభివృద్ధిని మరుగున పడేసి, కేవలం రెండేళ్లలో అంతా చేశామని కాంగ్రెస్ చెప్పుకోవడం ప్రజలను మోసం చేయడమే," అని ఎండీ ఈసా విమర్శించారు.

**హామీలు గాలికి.. ఉచిత బస్సు మాత్రమే దిక్కు**

కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలుపై ఆయన నిప్పులు చెరిగారు. "అధికారంలోకి వచ్చి రెండేళ్లయింది. ప్రజలకు కనిపిస్తున్నది కేవలం ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే. మరి మిగిలిన గ్యారెంటీలేవీ? రైతు భరోసా, మహిళలకు రూ. 2,500 సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలు ఏమయ్యాయి?" అని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. కేవలం ప్రచార ఆర్భాటంతో కాంగ్రెస్ కాలం గడుపుతోందని, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని ఎండీ ఈసా పేర్కొన్నారు.

## జగన్నాధపురం, గ్రామఅభివృద్ధి నా లక్ష్యం...

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బొల్లం ఉమా ఉపేందర్**




**అక్షిత న్యూస్ మునగాల:** ఆదరించిగెలిపించండి అభివృద్ధి చేస్తా అంటూ మునగాల మండలం జగన్నాధపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బొల్లం ఉమా ఉపేందర్, ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం గ్రామంలో పలు వార్డు ల్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ఓటర్లను ఉమా ఉపేందర్, లు కలుస్తూ ఆప్యాయతగా పలకరిస్తూ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న జగన్నాధపురం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని వారన్నారు కావున గ్రామ ప్రజలు ఆలోచించి ఒక్కసారి గ్రామ అభివృద్ధి కోసం. మార్పు కోసం, ప్రస్తుత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై అత్యధిక ఓట్లు

వేసి తనను గెలిపించాలని అన్నారు. ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 10 వార్డుల అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పులిగిల్ల సర్పంచ్ స్థానం హోరా హోరీ

**మూడు పార్టీలలో, ఒకే సామాజిక వర్గంలో తీవ్ర పోటీ**

**ఆసక్తి రేపుతున్న పులిగిల్ల గ్రామ పంచాయతీ ఎన్నికలు**

**ఒకే బ్యాలెట్ పేపర్ పై ఏడు గుర్తులు**







**వలిగొండ /అక్షిత న్యూస్:** పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థుల మధ్య పోటీ హోరా హోరీగా సాగుతోంది.రెండో విడత ఈనెల 14న పులిగిల్ల గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబర్ల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ గడువు సమీపిస్తున్నడంతో పంచాయతీ ఎన్నికల ప్రచారం వేడెక్కిన తరుణంలో ఒక పార్టీలో ముగ్గురు, మరొక పార్టీలో ముగ్గురు, అలాగే ఒక పార్టీకి ఒకరు మొత్తం 7 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలిచారు.అందరూ కూడా ఎస్సీ వర్గానికి చెందిన ఇద్దరు అభ్యర్థులు బరిలో నిలవడం వల్ల రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. బీఆర్ఎస్ నుంచి ఇక్కడ సర్పంచ్ పదవికి పోటీ చేయాలని ముగ్గురు నేతలు ఆశించారు. చివరకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు మామిడి గీతా సురేష్ కు లభించింది. దీంతో భంగపడిన అదే పార్టీలో పనిచేస్తున్న బందారు లక్ష్మి యాదయ్య, పల్లెర్ల హేమలత రాజు సర్పంచ్ పదవికి రెబల్ అభ్యర్థు లుగా రంగంలోకి దిగారు. ఈ ముగ్గురిలో ఒక్కరే పోటీలో ఉంటే బీఆర్ఎస్ కు విజయం దక్కేదనే అభిప్రాయం గ్రామంలో వినిపిస్తోంది.

**ఎన్నికలు రసవత్తరం**

ఇక మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుండి ఎస్సీ వర్గానికి చెందిన ముగ్గురు పోటీ చేస్తుండడంతో పోటీ కూడా సెల్ఫోన్ చర్చల్లో హాట్టాపిక్ అయింది. కాంగ్రెస్ మద్దతుతో పల్లెర్ల మనీషా మల్లేష్ బరిలో నిలవగా, అదే సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో బందారు స్వప్న రాము,కంచి బిందు రాములు ప్రజల అభ్యర్థులుగా ఉన్నారు. వీరందరిలో పోటీ ఫలితంగా వీరి సామాజిక వర్గం ఓట్లు చీలే అవకాశం కనబడుతోంది. ఒకరు తప్పుకుంటే తమ వర్గానికి చెందిన అభ్యర్థి సర్పంచ్ కుర్చీలో కూర్చుంటారని వారి అనుచరులు నమ్ముతున్నారు.అదేవిధంగా సిపిఎం పార్టీ నుండి వేముల రమణమ్మ చంద్రయ్య కూడా పోటీలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో ఎవరికీ ఆధిక్యం ఉందో స్పష్టంగా చెప్పలేని పరిస్థితి నెలకొంది. బరిలో ఉన్న అభ్యర్థులు బలం, బలహీనతలు, గ్రామంలోని స్థానిక సమీకరణాలు చివరి నిమిషంలో ప్రకంపనలు రేపే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తు న్నారు. మొత్తానికి పులిగిల్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి ఏ పార్టీ ఖాతాలో జమ అవుతుందోనని గ్రామస్తులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# ర్యాలీలు, ఊరేగింపులు నిషేధం

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**




**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రత పరిరక్షణకు మూడు దశల పంచాయతీ ఎన్నికల పూర్తిస్థాయి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎంసీసీ అమల్లోనే కొనసాగుతుందని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, స్పష్టంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికల తొలి దశలో ఫలితాలు ప్రకటించినప్పటికీ, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు ఇప్పుడే విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, ఊరేగింపులు, డీజేలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం. ఎంసీసీ అమల్లో ఉన్నంతకాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని నియమాలను అతిక్రమించే ఏ చర్యనైనా సహించం. ఉల్లంఘనలు జరిగితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. శాంతియుత వాతావరణం నెలకొనడానికి ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని ఆమె అన్నారు.

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

**జక్రాన్ పల్లిలో మార్పు నినాదం**

**కత్తెర గుర్తుతో బండి పద్మ అభివృద్ధి పోరులో ముందుకు**



**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:** జక్రాన్ పల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి బండి పద్మ కత్తెర గుర్తుపై పోటీ చేస్తున్నారు. గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు వేసి భారీ మెజారిటీతో ఆశీర్వదిస్తే, జక్రాన్ పల్లిని అభివృద్ధి పథంలో దూసుకెళ్లేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులను పారదర్శకంగా వినియోగించి మౌలిక వసతుల అభివృద్ధి, వీధుల మెరుగుదల, తాగునీటి సౌకర్యాలు, శుభ్రత పనులను ప్రాధాన్యంగా తీసుకుంటానని తెలిపారు. గ్రామంలోని బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమని, ఎవరికి అన్యాయం చేయకుండా అందరినీ కలుపుకొని పనిచేస్తానని బండి పద్మ స్పష్టం చేశారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా మంచి కార్యక్రమాలు నిర్వహించడం, గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు కోసం కృషి, పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వంటి పనులను చేపడతానని పేర్కొన్నారు.

జక్రాన్ పల్లి అభివృద్ధి కోసం కత్తెర గుర్తుకు మీ ఓటు అత్యంత కీలకం,మీ యీ భారీ మెజారిటీ నాకు బలం, గ్రామానికి భవిష్యత్ అని బండి పద్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# వదిలేది లేదు బట్టలిప్పి కొట్టేస్తాం



**భయపడేది లేదు**

**ప్రతిఫలం తప్పదు**

**నందిగామ సిఐ ప్రసాద్‌ను బట్టలిప్పి కొట్టే రోజులొస్తాయి**

**రెచ్చిపోయిన పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**

**పెట్రేగుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, అతని కుమారులు రవి, మురళి అరాచకాలు**

**మితిమీరిన పోలీసుల దాడులు**

**నా అనుచరులు ఏం తప్పు చేశారు?**

**చిత్తుగా ఓడిపోయినా అంజయ్యకు బుద్ధి రాలే**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** వదిలేదు... భయపడం.. అరాచకాలు చేస్తే ఊరుకునేది లేదు.. సీఐ ప్రసాద్ ను బట్టలూడదీసి కొట్టే రోజులొస్తాయని మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల వైపు ఉండాల్సిన సిఐ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని ఇదే ప్రవర్తన కొనసాగితే మున్ముందు రోజుల్లో బట్టలిప్పి కొట్టే పరిస్థితులు ఏర్పడతాయని మండిపడ్డారు. గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జరుగుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఆయన మీడియాతో సంచలనాత్మక వ్యాఖ్యలు చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఆయన చేసిన ప్రకటన స్థానికంగా సంచలనానికి కారణమవుతోంది. అరాచకాలు సృష్టిస్తున్న వారిని వదిలేసి మాపై దాడులు చేస్తున్న పోలీసులను బట్టలు విప్పి కొట్టే పరిస్థితి వస్తుంది.. అంటూ ముఖ్యంగా నందిగామ సిఐ ప్రసాద్ పై నిప్పులు చెరిగారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, అతని కుమారులు రవి యాదవ్, మురళి యాదవ్ అరాచకాలు షాద్ నగర్ నియోజకవర్గంలో పెచ్చు మీరిపోయాయి.. అందుకే ప్రజలు ఓడగొట్టారు. ఓడిపోయిన మానవత్వం లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాం మాజీ ఎమ్మెల్యేకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు సొంత పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే పైనే మండిపడటం వివాదానికి ఆజ్యం పోసింది. అంతలోనే ఎమ్మెల్యే, కాసుల బాదు శంకరయ్య అధికార ముందనే తమపై అధికార దర్పం ప్రదర్శిస్తున్నారని, ఎప్పటికీ ఒకరే అధికారంలో ఉండరని ఆయన హితవు పలికారు. అధికారం శాశ్వతం కాదని చేసే అభివృద్ధి శాశ్వతం అని ఆయన స్పష్టం చేశారు... కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో రాత్రి తన అనుచరులపై దాడులకు తెగబడ్డారని, ఏం తప్పు చేశారని, ఎందుకు అరాచకాలు సృష్టించారని ప్రశ్నించారు. గత పది ఏళ్లు ఎమ్మెల్యేగా పాలించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖం చూసి ఎవరు ఓటు వేయలేదని, పెద్దలు కేసీఆర్ ముఖం చూసి ఓట్లు వేస్తే ఆయన కుమారులు ఎన్ని రోజులు ఈ అరాచకాలు అని ఆయన ప్రశ్నించారు. ఇద్దరి మధ్య సయోధ్య ఉంటే వారు ఏదైనా ప్రయోజనాలు పొందాలని అంతేకానీ ప్రజల వద్దకు వస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఇలాంటి బెదిరింపులు అరాచకాలు చాలా చూశానని ఎవరికి భయపడే ప్రసక్తి లేదని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ నాలుగుసార్లు మాజీ ఎమ్మెల్యే అంజయ్యకు టికెట్ ఇచ్చిందని, ఆయన కుమారులు రెచ్చిపోయి అరాచకాలు సృష్టిస్తున్నారని ఎమ్మెల్సీ ఆరోపించారు. అరాచకాలు మితిమిరితే ఎవరినైనా బట్టలు విప్పే కొట్టే పరిస్థితి వస్తుందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హెచ్చరించారు. ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య ఆయన కుమారులను ఉద్దేశించి ఆయన ఉద్వేగపూరితంగా మాట్లాడుతూ ఆరోపణలు చేశారు. ఇంత అరాచకం ఏ నియోజకవర్గంలో చూడలేదని ఈరోజు ఈ గవర్నమెంట్ ఉంటుందని రెండేళ్ల తర్వాత మా ప్రభుత్వం వచ్చాక ఒక్కొక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్సీ హెచ్చరించారు.

# రసాయన శాస్త్రంలో ఎల్.శశికళకు పీహెచ్ డీ


**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్,రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎల్.శశికళ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'క్యూబీడీ విధానాన్ని ఉపయోగించి ఫార్మాస్యూటికల్ డోసేజ్ ఫారమ్ ల కోసం హెచ్ పీఎల్ సీ-యూవీ పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణ'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వందవాసి కోటేశ్వరరావు గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ శశికళ అధ్యయనం,ఔషధ భద్రత, సమర్థత,శక్తిని నిర్ధారించడంలో అధునాతన విశ్లేషణాత్మక సాంకేతికతల అభివృద్ధి చెందుతున్న పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తోందని తెలిపారు. ఔషధ విశ్లేషణలో ఖచ్చితత్వం, పునరుత్పత్తి సామర్థ్యాన్ని బట్టి క్రోమాటోగ్రాఫిక్ పద్ధతుల ప్రాముఖ్యతను ఆమె పరిశోధన నొక్కి చెబుతుందన్నారు. ఇది ఉత్పత్తి నాణ్యత, గుర్తింపు, భద్రత కోసం బలమైన పద్ధతి ధృవీకరణను రుజువు చేసే నియంత్రణ ప్రాధాన్యతలతో కూడా సర్దుబాటు చేస్తుందని



తెలియజేశారు.ఈ అధ్యయనం వాంకోమైసిన్ హెచ్ సీఎల్, బిలాస్టిన్ (బీఎల్ఎస్), పేరెంటరల్ ఉత్పత్తులలో ఫాస్ఫేట్ బఫర్ ఏజెంట్లు,డెఫెరిప్రోన్ యొక్క పరీక్ష కోసం యూవీ స్పెక్ట్రోఫోటోమెట్రిక్, ఆర్ పీ-హెచ్ పీఎల్ సీ పద్ధతులతో సహా ఎంపిక చేసిన,ఖచ్చితమైన, విశ్లేషణాత్మక పద్ధతులను విజయవంతంగా అభివృద్ధి చేసి ధ్రువీకరించినట్టు వివరించారు. ప్రతి పద్ధతిని డిజైన్ ద్వారా విశ్లేషణాత్మక నాణ్యత ఏ క్యూబ్ బి డి) సాధనాలను ఉపయోగించి ఆప్టిమైజ్ చేయడంతో పాటు స్థిరత్వం,దృఢత్వాన్ని నిర్ధారించడానికి ఒత్తిడి అధ్యయనాల ద్వారా ధృవీకరించినట్టు తెలిపారు.

బీఎల్ఎస్ కోసం తక్కువ ఖర్చుతో,దీర్ఘకాలిక స్థిరత్వ పద్ధతి, గ్రీన్-కెమిస్ట్రీ-సూత్రం ఫాస్ఫేట్ బఫర్ పద్ధతి, డెఫెరిప్రోన్ కోసం అత్యంత విశ్వసనీయ స్థిరత్వాని సూచించే పరీక్ష ముఖ్యాంశాలుగా పేర్కొన్నారు.డాక్టర్ శశికళ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా,రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం,పలు విభాగాల అధిపతులు,అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ వార్డు మెంబర్ అభ్యర్థి బిజెపిలో చేరిక



**మహాదేవపూర్,అక్షిత ప్రతినిధి:** మహాదేవపూర్ బిఆర్ఎస్ పార్టీ తొమ్మిదవ వార్డు రెబల్ అభ్యర్థి పోతర వేణి విక్రమ్ గురువారం రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి సమక్షంలో 15 మంది కార్యకర్తలతో బిజెపి పార్టీలో చేరారు. వారిని సాధారణంగా బిజెపి పార్టీలోకి ఆహ్వానంపలికి, బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు చల్లా నారాయణరెడ్డి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామ్ శెట్టి మనోజ్,సీనియర్ నాయకులు కన్నెబోయిన ఐలయ్య,వెంకటేష్, కొక్కు రాకేష్, కొక్కు శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

**పిడమర్తి జానమ్మ బుచ్చాలు**





**కోదాడ అక్షిత ప్రతినిధి:** మండల పరిధిలోని గణపవరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థి పెడమర్తి జానమ్మ బుజ్జాలు గురువారం ఎన్నికల ప్రచారాన్ని స్పీడ్ పెంచారు వార్డులలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ ఉంగరం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందించే సమక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించే బాధ్యత తీసుకొని పేద ప్రజలను ఆదుకుంటానని తెలిపారు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన 12 వార్డులలో సభ్యులను గెలిపించాలని ఆమె కోరారు . ఈ కార్యక్రమంలో కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాంరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు నాగ ప్రసాద్ ,దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ ఇర్ల నరసింహారెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్ మౌలానా పిడమర్తి వెంకటేశ్వర్లు పిడమర్తి నారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# తండ్రి చేసిన సేవలకు తనయుడికి టికెట్ ఇచ్చాం

## తప్పుడు ప్రచారాలు చేస్తే సహించే ప్రసక్తే లేదు

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ/ అక్షిత న్యూస్:** నాపై తప్పుడు ప్రచారాలు చేస్తే సహించే ప్రసక్తే లేదని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వలిగొండ జనరల్ టికెట్ నా సోదరునికే ఇచ్చారని బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన తిప్పి కొట్టారు. గత 40 సంవత్సరాలుగా వలిగొండ గ్రామ అభివృద్ధికి పేద ప్రజల అభ్యున్నతికి కుంభం రమణారెడ్డి ఎన్నో సేవలు చేశారని ఎస్సీ కాలనీ, పోలీస్ స్టేషన్ సింగిల్ విండో బస్ స్టేషన్లకు ప్రభుత్వ పాఠశాలకు ఎకరాల భూములు దానం చేసిన గొప్ప కుటుంబం రమణారెడ్డిదని ఆయన కుమారునిగా కుంభం వెంకట పాపిరెడ్డికి టికెట్టు ఇవ్వడం సమంజసమని గ్రామ పెద్దల అందరి అభిప్రాయంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలో టేకుల సోమవారం గ్రామంలో జనరల్ స్థానంలో అక్కడ పోటీ చేసేందుకు ఎంతోమంది ఉన్న అక్కడ ఒక దళిత కుటుంబానికి టికెట్ ఇచ్చి పోటీకి నిలబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీది అయితే వారిపై రెడ్డి సామాజిక వర్గానికి టికెట్ కేటాయించి దళితులని అణగదొక్కే ప్రయత్నం బిఆర్ఎస్ పైళ్ల శేఖర్ రెడ్డి చేశారని విమర్శించారు. గ్రామంలోని యువత, మేధావులు, విద్యావంతులు,మహిళలు, ప్రతి ఒక్కరు ఆలోచించి ఎన్నో రకాలుగా వలిగొండ అభివృద్ధికి పాటుపడిన రమణారెడ్డి తనయుడు కుంభం వెంకట్ పాపిరెడ్డి ఉంగరం గుర్తుకు అత్యధిక మెజార్టీ ఇచ్చినట్లయితే వలిగొండను మరింత అభివృద్ధి చేసేందుకు నాకు మరింత బాధ్యత పెరుగుతుందని ఆయన అన్నారు.





**బిఆర్ఎస్‌లో నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు**

వలిగొండ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి కార్యకర్తలపై అనుసరిస్తున్న విధానాలు నచ్చక టిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిలో ఆత్మ మాజీ చైర్మన్ గంగాధరి రాములు, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మామిళ్ళ రత్నయ్య గుట్ట మాజీ డైరెక్టర్ పోలెపాక బిక్షపతి, మరికొందరు టిఆర్ఎస్ కు చెందిన కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన తొలి విడత పోలింగ్

**అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ఠ పోలీస్ బందోబస్తు**

**పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రత**

**ర్యాలీలు పూర్తిగా నిషేధం**

**ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** నిర్మల్ జిల్లా పరిధిలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ పూర్తిగా ప్రశాంత వాతావరణంలో సాగిందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల వెల్లడించారు. ఎన్నికల పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు.ప్రస్తుతం జరుగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో అదనపు పోలీసు బలగాలను మోహరించామని, లెక్కింపు కేంద్రాల పరిసరాలలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవాల ర్యాలీలకు అనుమతి లేదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. నియమావళి ఉల్లంఘనకు ఎవరూ ప్రయత్నించకూడదని, ప్రజలు మరియు అభ్యర్థులు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

# జగన్నాధపురం, గ్రామఅభివృద్ధి నా లక్ష్యం

**సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి బొల్లం యమునా లింగరాజు**



**అక్షిత న్యూస్ మునగాల**

ఆదరించిగెలిపించండి అభివృద్ధి చేస్తా అంటూ మునగాల మండలం జగన్నాధపురం గ్రామ పంచాయతీ సిపిఎం అభ్యర్థి బొల్లం యమునా లింగరాజు సిపిఎంప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం గ్రామంలో పలు వార్డు ల్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ఓటర్లను యమునా లింగరాజు లు కలుస్తూ ఆప్యాయతగా పలకరిస్తూ ఎన్నో ఏళ్లుగా సిపిఎం పార్టీజగన్నాధపురం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినాము అనివారన్నారు కావున గ్రామ ప్రజలు ఆలోచించి ఒక్కసారి గ్రామ అభివృద్ధి కోసం. మార్పు కోసం, ప్రస్తుత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై అత్యధిక ఓట్లు

వేసి తనను గెలిపించాలని అన్నారు. ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 10 వార్డుల అభ్యర్థులు సిపిఎంపార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమద్ నవాబ్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

**మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్ టౌన్, అక్షిత న్యూస్ :** కరీంనగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖులు సమద్ నవాబ్ మృతి పట్ల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని మంత్రి అన్నారు.

గురువారం నాడు మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌లోని నవాబ్ నివాసానికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమద్ నవాబ్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. పార్టీలో ఆయన పాత్ర కీలకమైనదని, ఆయన మరణం పార్టీకి తీరని లోటు కలిగించిందని తెలిపారు.

ముఖ్యంగా మైనారిటీల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం నవాబ్ చేసిన సేవలను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. ఈ కష్టకాలంలో నవాబ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

నవాబ్ మృతి పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# గుడిబండ గ్రామ సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**సర్పంచ్ అభ్యర్థి పులి వెంకటేశ్వర్లు**





**కోదాడ అక్షిత ప్రతినిధి:** గుడిబండ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా నన్ను అత్యధిక మెజార్టీ తో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పులి వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ ఓటర్లను చేతులు జోడించి అభ్యర్థించారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో నాకు కేటాయించిన లేడీ పర్స్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేయాలని కోరారు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామంలో ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు తెలిపారు పోలీస్ డిపార్ట్మెంట్లో ఉన్నత ఉద్యోగాన్ని వదిలిపెట్టి మొట్టమొదటి సారిగా మీ ముందుకు సర్పంచ్ అభ్యర్థిగా వస్తున్న ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాని తెలిపారు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన 12 వార్డులలో సభ్యులను గెలిపించాలని అయన కోరారు . ఈ కార్యక్రమంలో కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూమాటి నాగిరెడ్డి, కుక్కడపు నాగరాజు, కూరుగుంట్ల శ్రీనివాసరెడ్డి ఎన్ ప్రసాద్ రెడ్డి బిక్షం తదితరులు పాల్గొన్నారు